## క్లుప్తంగా

### నేదురుమల్లిని కలిసిన బాలాయపల్లి నేతలు



**వెంకటగిరి రూరల్:** వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం బాలాయపల్లి మండలం మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూద్‌రెడ్డి ఆధ్వర్యంలో హస్తకావేరి పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ యువకులు కలిశారు. రానున్న రోజులు చాలా కీలకమని, పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారికి నేదురుమల్లి సూచించారు.

### 1న ఉచిత ఖత్నాలు

**నాయుడుపేట టౌన్:** పట్టణంలోని బాషా ఇంగ్లిష్ మీడియం పాఠశాల వద్ద మే 1న ముస్లిం పిల్లలకు ఉచితంగా ఖత్నాలు చేస్తున్నట్లు నిర్వాహకులు రఫీ తెలిపారు. ఖత్నాలు చెయించుకున్న పిల్లలకు ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు, ఓజిలి, చిట్టమూరు మండలాలకు చెందిన పిల్లలకు ఖత్నాలు చేస్తామన్నారు. ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని, 8500207863, 9949205584లో సంప్రదించాలని సూచించారు.

### వైభవంగా రాపూరమ్మ జాతర

**రాపూరు:** రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని విశేషంగా అలంకరించి ట్రాక్టర్‌లో ఉంచి ఊరేగించారు.


### వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**నాయుడుపేట టౌన్:** మండలంలోని ఎంపీ చక్కెర పరిశ్రమ సమీపంలో ఉన్న భగవతి మల్లికాంబ ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన మెగా హోమియో, కంటి వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. నెల్లూరుకు చెందిన ప్రముఖ హోమియో వైద్యుడు బి.రంగనాథ్, డాక్టర్ బీ శ్రీలక్ష్మీ 400 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదే విధంగా చెన్నైకి చెందిన శంకర నేత్రాలయం వైద్యులు 100 మందికి పైగా పరీక్షలు చేశారు. 60 మందికి కంటికి సంబంధించి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి, వారికి చెన్నైలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్టు ఆలయ నిర్వాహకులు అమాస రామనారాయణ తెలిపారు. గూడూరు సుధీర్ రెడ్డి, అమాస మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పుష్పయాగం



**చిల్లకూరు:** తమ్మిన పట్నంలోని కోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం సీతారాములకు పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నిత్య కొలువు చేపట్టారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో యాగం చేశారు. సాయంత్రం ద్వాదశారాధన, రాత్రికి డోలోత్సవం, ఏకాంత సేవ నిర్వహించారు. ఈవో జానకమ్మ, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ యరటపల్లి పృథ్వీరెడ్డి పర్యవేక్షించారు.

### ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

**చిల్లకూరు:** తూర్పుకనుపూరులో ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పొంగళ్లు పెట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు. వారికి వాటర్ ప్యాకెట్లు అందజేశారు. ఆలయ ఈవో నవీన్‌కుమార్, ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ ఇంద్రసేనమ్మ, కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

### మద్యం బాటిళ్ల స్వాధీనం

**వాకాడు:** వాకాడు, కోట, చిట్టమూరు మండలాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు సాగిస్తున్న వారిపై ఎస్ఈబీ అధికారులు ఆదివారం దాడులు చేశారు. కోట దాదారాయి గుంట వద్ద నాని అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 8 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్ఐ జయరావు, సిబ్బంది మునిరాజా, హరి పాల్గొన్నారు.

### ఫ్యాన్లు వితరణ

**గూడూరు రూరల్:** గూడూరు ఏరియా ఆస్పత్రికి ఆదివారం రోటరీ క్లబ్, లిబర్టీ టైల్స్ జీఎం రమేష్‌బాబు పది సీలింగ్ ఫ్యాన్లు, ఆర్థో పరికరాలు వితరణ చేశారు. రోటరీ క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనకు ముందుంటామన్నారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్ తిరుమూరు సురేష్‌రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజా, వైద్యులు రాఘవేంద్ర, మధుసూదన్, దశరథరామిరెడ్డి, కార్యదర్శి శ్రావణి కుమార్, బాలక్రిష్ణమరాజు, జీజీ నాయుడు, రవికుమార్, జగదీష్‌నాయుడు, బలరాంరెడ్డి, మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి



డక్కిలి: ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**డక్కిలి:** సీఎం జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం డి.వడ్డిపల్లి, దేవులపల్లి, మాధవయ్యపాళెం, మార్లగుంట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. తాను సమన్వయకర్తగా ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేయించానని గుర్తు చేశారు. దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి రాజ్యలక్ష్మీ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. అదే తరహాలో తాను కూడా అభివృద్ధి చేస్తానని, ఒక్కసారి ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. గ్రామాలకు విచ్చేసిన రామ్‌కుమార్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. నాయకులు కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సీహెచ్ శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చెంచయ్య, ఎంపీటీసీ వీ చెంచయ్య, అంజనేయులు, ఎం నారాయణరెడ్డి, కే శ్రీనివాసులు, పెంచలయ్య, బాలకృష్ణయ్య, రమణయ్య, దశరథరామిరెడ్డి, శ్రీహరి, బాబురెడ్డి, జయరామిరెడ్డి, నారాయణస్వామిరెడ్డి, సీహెచ్ సుబ్బారెడ్డి, కొండయ్య, శ్రీనివాసులు, ప్రభాకర్, భక్తవత్సలం పాల్గొన్నారు.

**వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం**

**వెంకటగిరి రూరల్:** సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి సూచించారు. ఆయన ఆదివారం తన నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో వెంకటగిరి రూరల్ నేతలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు మూడు వారాలు మాత్రమే సమయం ఉందన్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో ఉన్న ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తా, నాయకుడూ సమన్వయం చేసుకుని పార్టీ విజయం కోసం కృషిచేయాలన్నారు. నాయకుల మధ్య మనస్పర్థలు ఉంటే సర్దుబాటు చేసుకుని జగన్ నినాదనంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే వెంకటగిరిలో టీడీపీ వర్గ విభేదాలతో ముసుగేసుకునే పరిస్థితికి వచ్చిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్‌లోనూ గత ఎన్నికలకంటే ఈ సారి అత్యధిక శాతం ఫ్యాను గుర్తుకు ఓట్లు పడేలా ప్రతి ఒక్కరూ చూడాలన్నారు. సీనియర్ నాయకుడు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి గత ఎన్నికల్లో 32 వేలు మెజార్టీ తెప్పించామని, ఈ సారి అంతకుమించి ఉత్సాహంగా పనిచేసి డబుల్ మెజార్టీతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలుపించుకునేందుకు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో నాయకులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూరల్ నేత తంబిరెడ్డి శివారెడ్డి, సదారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, నాయకులు పంజాం ధనుంజయ, శ్రీనివాసులు, కె వెంకటేశ్వర్లు, సర్పంచ్ తుమ్మూరు మస్తాన్, విజయలక్ష్మి, జీకేపల్లి నాగయ్య, సంపూర్ణ, చెంచయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు వెంకటగిరి రూరల్‌లో నేదురుమల్లి ప్రచారం**

**వెంకటగిరి రూరల్:** వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సోమవారం వెంకటగిరి రూరల్ మండలంలో ప్రచారం చేయనున్నారు. పారవోలు, కొత్తూరు, చంతల చెరువుకండ్రిగ, సిద్ధవరం, బాలసముద్రం, విశ్వనాథపురం, గుండ్లసముద్రం, కలపాడు ప్రచారం, రోడ్డుషో నిర్వహించనున్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పరిశీలకులు ఎమ్మార్సీరెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి పాల్గొంటారు. కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

# మంచి చేసిన ప్రభుత్వానికే ప్రజల అండ



సమావేశంలో మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

- రేపు మేరిగ మురళీధర్ నామినేషన్
- పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆశీర్వదించాలని పిలుపు



మేరిగ మురళీధర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాజేష్‌కుమార్‌రెడ్డి, తదితరులు

**గూడూరు రూరల్:** తమకు మంచి చేసిన ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల్లో అండగా ఉంటారని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన ఆదివారం సనత్‌నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తాను మంగళవారం గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీ ఉన్నత పాఠశాల రోడ్డులోని రాజరాజేశ్వరి ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభించి గాంధీబొమ్మ మీదుగా బొడ్డు చౌక్, సంఘం థియేటర్, ఆసుపత్రి రోడ్డు, టవర్ క్లాక్ వరకు భారీ ర్యాలీ సాగుతుందన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తామన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ, సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలోకన్నా ఈసారి అత్యధిక మెజారిటీ తీసుకువచ్చేందుకు బూత్ లెవల్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, కొడవలూరు దామోదర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, నేదురుమల్లి ఉదయశేఖరరెడ్డి, పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, చిట్టమూరు జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, గూడూరు ఎంపీపీ బూదురు గురవయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కొట్టు ఉదయకుమార్, నాయకులు ఊటుకూరు మహేంద్రరెడ్డి, దువ్వూరు శేషురెడ్డి, అజిత్‌రెడ్డి, మొబీన్‌బాషా పాల్గొన్నారు.

**పార్టీ విజయానికి కృషి చేయండి**

**గూడూరు రూరల్:** ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆయనను ఆదివారం చిల్లకూరుకు చెందిన యువకులు వైఎస్సార్ సీపీ నాయకుడు ఆళ్ల రాజేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయించాలన్నారు. కార్యక్రమంలో శ్రీహరి, సురేష్, ఆకాష్, అభిషేక్, గిరి, చెన్నయ్య, పెంచల్ నాయుడు, జయరామయ్య పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం



సూళ్లూరుపేట : ప్రచారం చేస్తున్న నేతలు



నాయుడుపేటలో ప్రచారం చేస్తున్న కటకం దీపిక



వెంకటగిరి: ప్రచారం చేస్తున్న కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి

**సూళ్లూరుపేట రూరల్:** మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, కిలివేటి సంజీవయ్యను గెలిపించాలని నాయకులు కోరారు. వారు ఆదివారం గోపాల్‌రెడ్డి పాళెం గ్రామంలో ప్రచారం చేశారు. ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పార్టీ మండల కన్వీనర్ బాబురెడ్డి, సర్పంచ్ నెల్లిపూడి ప్రసాద్, జెట్టి వేణు, చిలకా యుగంధర్, సుధాకర్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాయుడుపేట టౌన్‌లో..**

**నాయుడుపేట టౌన్:** నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం పట్టణంలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, కోండూరు రామకృష్ణంరాజు, చంద్రారెడ్డి,సీ వెంకటేశ్వర్లు, ఇవుల లోకేష్, గందవల్లి సిద్దయ్య, అన్నమేటి చంద్రారెడ్డి, ఎంసీఆర్, ఆబోతుల బాబు, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

**వెంకటగిరి రూరల్‌లో..**

**వెంకటగిరి రూరల్:** మండలంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం పాపమాంబపురం, వర్దనపల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రెడ్డి, రవిరెడ్డి, గున్నారెడ్డి, వీరయ్య కుమార్ పాల్గొన్నారు.

### నా బిడ్డను ఆశీర్వదించండి



మాట్లాడుతున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

**వెంకటగిరి రూరల్:** తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదించి వెంకటగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె ఆదివారం చెలికంపాడు, కుర్నాగుంట గ్రామాల్లో ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించేలా చూడాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో మృతి చెందిన పి.విజయ్‌కుమార్, రంగినేని వెంకటరమణయ్య ఇళ్లకు చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

### నరసారెడ్డికి నివాళి



నరసారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**వెంకటగిరి(సైదాపురం):** పట్టణంలోని 9వ వార్డు టీచర్స్ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గుర్రా నరసారెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆదివారం నరసారెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు, సోదరుడు శ్రీహరిరెడ్డిని పరామర్శించారు. స్థానిక వార్డు కౌన్సిలర్ కందాటి కళ్యాణి, రాజారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏకలవ్య నగర్‌లో వైఎస్సార్‌సీపీ నేత జగన్నాథం నాగరాజు తల్లి గంగమ్మ మృతి చెందారు. నేదురుమల్లి అక్కడికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**ఓజిలి:** మండలంలోని రాజుపాళెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత, మాజీ మండల కన్వీనర్ దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి కుమారుడు అక్షిత్ రెడ్డి, శ్రేయ వివాహం కేఎంఆర్ కల్యాణ మండపంలో ఆదివారం జరిగింది. ఇందులో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, చెంగాళ్లమ్మ ఆలయ చైర్మన్ బాలచంద్రారెడ్డి, జెడ్పీటీసీ గుంటమడుగు రవీంద్రరాజు, మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి, కురుగొండ సొసైటీ చైర్‌పర్సన్ ఉచ్చూరు శోభారాణి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, మహిళా అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ, యూత్ అధ్యక్షుడు బట్టా పృథ్వీకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో 50 కుటుంబాలు చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన బుసపాళెం టీడీపీ కుటుంబాలు

**వెంకటగిరి రూరల్:** మండలంలోని బుసపాళెం గ్రామానికి చెందిన టీడీపీ నేతలు జమ్మల బుజ్జయ్య, నక్కల గున్నయ్య ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాల వారు ఆదివారం వైఎస్సార్‌సీపీ బీసీ నేత డాక్టర్ బొలిగర్ల మస్తాన్‌యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి మస్తాన్‌యాదవ్ వైఎస్సార్ సీపీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నికల్లో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలని సూచించారు.

### కండలేరులో 7.530 టీఎంసీల నీరు

**రాపూరు:** కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 7.530 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 230 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 25 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# వైఎస్సార్‌సీపీ ప్రచారంలో సామాన్యులు



మన్నారుపోలూరులో ప్రచారం చేస్తున్న సామాన్యులు

**సూళ్లూరుపేట:** నియోజకవర్గంలో సామాన్యులే వైఎస్సార్ సీపీ స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి మీ ఇంట్లో మంచి జరిగివుంటే మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతున్నారు. జగనన్న రెండోసారి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు వస్తాయని, చంద్రబాబు గెలిస్తే సంక్షేమ పథకాల మాట ఊసే వుండదని చెబుతున్నారు.

# లక్ష్మీనరసింహస్వామికి స్నపన తిరుమంజనం



స్నపన తిరుమంజనం చేస్తున్న అర్చకులు

**రాపూరు:** పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీవారి కల్యాణ మండపంలో నిత్య హోమం, 10 గంటలకు స్వామి వారి నందన వనంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి పాలు, తేనె, చందనం, పసుపు, పెరుగు, కొబ్బరి నీరు తదితరాలతో అభిషేకం చేశారు. రాత్రి స్వామి వారు ఉభయ నాంచారులతో కలిసి శేష వాహనంపై కొలువై గ్రామంలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

### వేసవిలో వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి

**గూడూరు రూరల్:** ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ వైద్యులు జనార్దనరెడ్డి సూచించారు. గూడూరులోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం సింహపురిరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ సీఆర్‌రెడ్డి ఆసరా కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు ఫల సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ధనుంజయరెడ్డి, ప్రణేంద్రరెడ్డి, మండి శ్రీనివాసులురెడ్డి, కిషోర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాస్టర్‌పై దాడి

**గూడూరు రూరల్:** గూడూరు పట్టణంలోని ఎస్‌పీఎల్‌సీ చర్చి పాస్టర్ మనోజ్‌కుమార్‌పై ఆదివారం కొంతమంది దాడి చేశారు. బాధితుడు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో తనపై కొంతమంది దాడి చేయడంతో మార్చి 17న ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. ఆదివారం ప్రార్థన చేసేందుకు చర్చి వద్దకు వచ్చిన తనపై స్టాలిన్, డేవిడ్ కిరణ్, విజయకుమార్, మరి కొంత మంది దాడి చేశారని తెలిపారు. మాపైనే కేసు పెడతావా అంటూ అసభ్యంగా దూషించారని వాపోయారు. ఒకటో పట్టణ సీఐ పాపారావు మాట్లాడుతూ దాడి జరిగిన మాట వాస్తవమేనని, కోర్టు అనుమతితో కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# సూళ్లూరుపేటలో భారీ మెజారిటీ సాధిద్దాం



వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని పెళ్లకూరు మండలం జీలపాటూరులో ప్రచారం చేస్తున్న ఆ పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పాలూరు మహేంద్ర రెడ్డి



చిల్లకూరులో ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి



నాయుడుపేటలో ప్రచారం చేస్తున్న సౌజన్య, రాజారెడ్డి



తడ: రామాపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

**పెళ్లకూరు:** ఎన్నికల్లో సూళ్లూరుపేట అసెంబ్లీ స్థానంలో హ్యాట్రిక్ విజయం సాధించి భారీ మెజారిటీని తీసుకువచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం చిల్లకూరులో ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 216 మంది మాజీ వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి నేతలు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేసిన మంచిని వివరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య, ఎంపీగా గురుమూర్తిని గెలిపించుకుందామని తెలిపారు. సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, పాపాడి ప్రతాప్ రెడ్డి, మురళి, మణి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

**కిలివేటిని గెలిపించాలని వినతి**

**నాయుడుపేట టౌన్:** ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, ఎమ్మెల్యే కుమార్తెలు కిలివేటి సౌజన్య, దీవిజ కోరారు. వారు ఆదివారం 23, 24, 2వ వార్డుల్లో ప్రచారం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి మోహన్ రెడ్డి, పాలేటి నాగార్జున, దారా రవి, పాపాడి చంద్రారెడ్డి, పగడాల శివప్రదీప్, మెస్ భాస్కర్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షుడు షేక్ రహమతుల్లా, ముత్యాల రెడ్డి, రాయపు శేఖర్, కె.భవాన్, కేఎంపీ కళాచంద్ర పాల్గొన్నారు.

**రామాపురంలో వైఎస్సార్ సీపీ నేతల ప్రచారం**

**తడ:** వైఎస్సార్ సీపీ నేతలు ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు కె.ఆర్ముగం ఆధ్వర్యంలో రామాపురం పంచాయతీలో ప్రచారం చేశారు. గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ రఘురెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, ఎం కృష్ణారెడ్డి, నాగరాజారెడ్డి, మునుస్వామిరెడ్డి, వాసుమొదలియార్, సుధాకర్, రాధాకృష్ణన్, పరమశివంరెడ్డి, తిరుమలైరెడ్డి, మురుగన్, శ్రీనివాసులు, రమేష్, ప్రకాష్, చిన్నప్పన్, మణి, నందారెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

### మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి



చిట్టమూరులో ప్రచారం చేస్తున్న శ్రీనివాసులురెడ్డి

**చిట్టమూరు(వాకాడు) :** పేదల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న వైఎస్సార్ సీపీని ఎన్నికల్లో ఆదరించాలని వైఎస్సార్‌సీపీ చిట్టమూరు మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి కోరారు. ఆయన ఆదివారం నాయకులతో కలిసి రాఘవాపురం, నార్తు వర్తూరు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు.